nipuna
Every Wednesday Free Supplement
05.
9 ఏప్రిల్ 2025
పేజీలు 8

ముడుమాల్ రాళ్లు

తెలంగాణ, నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమాల్‌లోని నిలువు రాళ్లకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో చోటు లభించింది. ఆది మానవుల ఖగోళ పరిజ్ఞానానికి నిదర్శనంగా ఉన్న ఈ రాళ్లకు ఈ హోదా వచ్చినట్టు పారిస్‌లోని యునెస్కో భారతదేశ శాశ్వత ప్రతినిధి బృందానికి మార్చి 14న వెల్లడించింది. అశోక శాసన ప్రదేశాలు, 64 యోగిని దేవాలయాలతో సహా దేశంలోని ఆరు వారసత్వ ప్రదేశాలు యునెస్కో ప్రపంచ తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ ముడుమాల్‌లోని రాళ్లు శిలాయుగంలో వాతావరణ మార్పులు, రుతువులు, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు ఏర్పాటు చేసినట్లు పరిశోధకులు పేర్కొన్నారు.

ఇంటర్ తరువాత.. ఇంజినీరింగ్ ఎంట్రన్స్ ఇలా!

ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయ్యాయి. విద్యార్థులు ఇంజినీరింగ్ కాలేజీ ప్రవేశ పరీక్షల కోసం సిద్ధమవుతున్నారు. జేఈఈ, డీమ్డ్ యూనివర్సిటీ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలు ఇలా ఎన్నో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ స్ట్రీం కోసం సుమారు 2 లక్షల మంది విద్యార్థులు రిజిస్టర్ అవుతారు. ఈ పరీక్షలో అర్హత సాధించినవారికి సుమారు 19 ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు, 200కి పైగా ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశం కోసం కౌన్సెలింగ్‌లో పాల్గొనడానికి అవకాశం కలుగుతుంది. మంచి ర్యాంకు వస్తే వారు కోరుకున్న బ్రాంచ్‌లో చేరవచ్చు. ఇందుకు తెలంగాణ రాష్ట్రం ఎప్‌సెట్ (ఈఏపీసీఈటీ- ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) నిర్వహిస్తుంది. ఇంటర్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ చదివి ఇంజినీరింగ్ చేయాలనుకునే వారి కోసం ఈ వ్యాసం.

పరీక్ష గురించి

- మే 2 నుంచి 5 వరకు రోజుకు రెండు స్లాట్లలో పరీక్ష నిర్వహిస్తారు. అడ్మిట్ కార్డులో మీ స్లాట్‌కు సంబంధించిన వివరాలుంటాయి. ఇది ఆన్‌లైన్ పరీక్ష. నెగెటివ్ మార్కింగ్ లేదు.
- 160 మార్కులు, 3 గంటలు. మ్యాథమెటిక్స్ 80, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో 40 చొప్పున ప్రశ్నలు వస్తాయి.
- దరఖాస్తు చేయనివారు ఫైన్‌తో చేసుకోవచ్చు. https://eapcet.tgche.ac.in

పేపర్ నమూనా

- ఒక ప్రశ్న, నాలుగు ఆప్షన్స్. మోడల్ పేపర్‌లో అసెర్షన్–రీజనింగ్, మ్యాచ్ ది ఫాలోయింగ్ వంటి ప్రశ్నలు కూడా ఉన్నాయి. ప్రతి ప్రశ్న ఆలోచించి సమాధానం రాయాలి.
- ఈ పరీక్ష స్పీడ్‌ను పరీక్షిస్తుంది. 160 పశ్నల్లో మొదట ఏది సాల్వ్ చేస్తారు, తరువాత ఏవి సాల్వ్ చేస్తారు, ఏ ప్రశ్నలను వదిలేస్తారు, నెగెటివ్ మార్కింగ్ లేదు కాబట్టి సమాధానాలు ఎలా గెస్ చేసి రాస్తారు అనేవి టోటల్ స్కోర్‌ని నిర్ణయిస్తుంది.

సిలబస్

- తెలంగాణ బోర్డు ఇంటర్మీడియట్ సిలబస్ ఆధారంగా ఉంటుంది. ఇంటర్ పుస్తకాలు క్షుణ్ణంగా చదవాలి.

ఇంజినీరింగ్ సిలబస్

https:// eapcet.tgche.ac.in/ TGEA PCET/ Doc2025/Syllabus%20-%20 Engineering. pdf వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

కంప్యూటర్ బేస్డ్ పేపర్

- ఇంజినీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలన్నీ ఇలాగే నిర్వహిస్తున్నారు. పరీక్ష మొదలవగానే విధి విధానాలు చూడండి. టైమర్‌ని రెగ్యులర్‌గా చూడండి. క్వశ్చన్ పేపర్‌ను కొన్ని నిమిషాలు చూసి పూర్తి పేపర్‌పై అవగాహన తెచ్చుకోండి.
- మీ టోటల్ స్కోర్ ఇతర నేషనల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లాగానే నార్మలైజ్ చేస్తారు. నార్మలైజ్ స్కోర్‌ని బట్టి ర్యాంక్ ఉంటుంది. టై ఉన్న సందర్భంలో మ్యాథమెటిక్స్, తరువాత ఫిజిక్స్‌లో ఎక్కువ మార్కులు వచ్చిన వారికి బెటర్ ర్యాంక్ ఇస్తారు. ఇంకా టై ఉంటే వయసులో పెద్దవారికి ర్యాంక్ కేటాయిస్తారు.

ప్రిపరేషన్ టిప్స్

- పరీక్ష సమీపిస్తుంది. సిలబస్ విస్తృతంగా ఉంది. సమయం తక్కువ. కాబట్టి, మొదట సిలబస్‌ను, పేపర్ వెయిటేజీని అర్థం చేసుకోవడం ముఖ్యం.
- సిలబస్ ప్రకారం మొదట పునఃపరిశీలించాలనుకున్న అధ్యాయాలను గుర్తించాలి. సులభంగా అర్థం చేసుకునే, స్కోర్‌ను పెంచే అంశాలను ఎంచుకోవాలి. ముఖ్యమైన, సులభమైన, తక్కువ గందరగోళం కలిగిన, తక్కువ క్లిష్టమైన విషయాలు తప్పకుండా అధ్యయనం చేయాలి. ఇతర అంశాలతో సంబంధం ఉన్న అంశాలు లేదా ఒక అధ్యాయం చదివే ముందు నేర్చుకోవాల్సిన, అవసరమైన అంశాలు కూడా నిర్లక్ష్యం చేయవద్దు. అలాంటి అంశాలను అన్నింటినీ నేర్చుకోవాలి.
- అన్ని సబ్జెక్టుల్లో స్కోర్ ముఖ్యం. ఎందుకంటే అవి మొత్తం స్కోరుపై ప్రభావం చూపిస్తాయి. కాబట్టి అన్నింటిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలి. కొన్నిసార్లు సబ్జెక్టు కఠినంగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. కాబట్టి స్కోరు చేయగలిగిన వాటిల్లో ఎక్కువ స్కోర్లు సాధించండి. పోటీ పరీక్షలో ప్రతి మార్కు ప్రాముఖ్యత వహిస్తుంది. మంచి ర్యాంకు పొందాలంటే ఎక్కువ స్కోర్లు సాధించడం ముఖ్యం.
- ఆసక్తి ఉన్న కొన్ని కాలేజీలు ఉంటాయి. ఆ కాలేజీల్లో సీటు పొందాలంటే ర్యాంకు ఎంత రావాలో తెలుసుకోవాలి. ఆ ప్రకారం వాటికి సిద్ధమవాలి.
- ప్రీవియస్ పేపర్స్‌ని కచ్చితంగా ప్రాక్టీస్ చేయాలి. ఫిజిక్స్, కెమిస్ట్రీకి ఇంటర్ బుక్స్ రివిజన్ చేయాలి.
- కింది టేబుల్‌లో 2024లో అన్ని స్లాట్‌లో వచ్చిన ప్రశ్నల అంచనా ఉంది. దాదాపు దీనికి దగ్గరగా 2025 పేపర్ ఉండవచ్చు.

ఎప్‌సెట్‌లో టాప్ కాలేజీలు

- JNTU Hyderabad
- Osmania University
- Chaitanya Bharathi Institute of Technology
- VNR Vignana Jyothi Institute of Engg and Tech
- Vasavi College of Engineering
- GRIET
- Keshav Memorial
- CVR
- MGIT
- MVSR
- BVRIT
- Vardhman
- Srinidhi Institute of Technolggy

Maths 1A

S.NO.	Chapter Name	2024
1	Functions	3-4
2	Mathematical Induction	1
3	Matrices	3-4
4	Addition of Vectors	1-2
5	Vector Products	4
6	Trigonometric Ratios Up to Transformation	2-3
7	Trigonometric Equations	0-1
8	Inverse Trigonometric Functions	0-1
9	Hyperbolic Functions	0-1
10	Properties of Triangles	2-3

Maths 1B

S.NO.	Chapter Name	2024
1	Locus	1
2	Transformation of axes	1
3	The Straight line	2-4
4	Pair of straight lines	1
5	Three dimensional Coordinates	1-2
6	Direction Cosines and Direction Ratios	1
7	The plane	1
8	Limits and Continuity	2-3
9	Differentiation	2-3
10	Applications of Derivatives	3-6

MATHS 2A

S.NO.	Chapter Name	2024
1	Complex numbers	3
2	De moivre theorem	1
3	Quadratic expression	2
4	Theory of equations	1-2
5	P & C	2-4
6	Binomial theorem	2
7	Partial fractions	1
8	Measures of dispersion	2
9	Probability	2-3
10	Random Variables and Probability distribution	0-1

Maths 2B

S.NO.	Chapter Name	2024
1	Circles	3-4
2	System of circles	1-2
3	Parabola	2
4	Ellipse	1-2
5	Hyperbola	1
6	Indefinite integration	3-4
7	Definite integration	3
8	Differential equation	2-4

PHYSICS FIRST YEAR

S.NO.	Chapter Name	2024
1	Physical World	1
2	Units and measurements	1
3	Motion in a straight line	1 to 2
4	motion in a plane	1 to 2
5	laws of motion	1
6	work, energy and power	2-3
7	system of particles and rotational motion	2-3
8	oscillations	1
9	gravitation	1
10	mechanical properties of solids	1
11	mechanical properties of fluids	2-3
12	thermal properties of matter	1 to 2
13	Thermodynamics	1-2
14	kinetic theory of gases	1

PHYSICS SECOND YEAR

S.NO.	Chapter Name	2024
1	Waves	1 to 2
2	Ray optics and Optical Instruments	1-2
3	Wave Optics	1
4	Electric Charges and Fields	1
5	Electrostatic potential and capacitance	1
6	Current electricity	1 to 2
7	Moving charges and Magnetism	1 to 2
8	Magnetism and matter	2
9	Electromagnetic induction	1
10	Alternating Current	1
11	Electromagnetic Waves	1
12	Dual Nature of Radiation and Matter	1-2
13	Atoms	1
14	Nuclei	1 to 2
15	Semiconductor Electronics	1 to 2
16	Communication systems	1

CHEMISTRY FIRST YEAR

S.NO.	Chapter Name	2024
1	Atomic Structure	2 to 3
2	Classification of Elements and Periodicity in Properties	1 to 2
3	Chemical Bonding and Molecular Structure	2 to 3
4	States of Matter: Gases and Liquids	1 to 2
5	Stoichiometry	2 to 3
6	Thermodynamics	1 to 2
7	Chemical Equilibrium and Acids Bases	1 to 2
8	Hydrogen and its Compounds	1
9	s- Block Elements (Group 1 and Group 2)	1-2
10	p - Block Elements Group 13	1-2
11	p- Block Elements - Group 14	1
12	Environmental Chemistry	1
13	Organic Chemistry- Some Basic Principles and Techniques	2 to 3
14	Hydrocarbons	1 to 2

CHEMISTRY SECOND YEAR

S.NO.	Chapter Name	2024
1	Solid State	1
2	Solutions	1 to 2
3	Electrochemistry	1
4	Chemical Kinetics	1
5	Surface Chemistry	1
6	Metallurgy	1
7	P Block Elements	2-3
8	The d-and f-Block Elements	1-2
9	Coordination Compounds	1
10	Haloalkanes and Haloarenes	1
11	Alcohols, Phenols and Ethers	1
12	Aldehydes, Ketones and Carboxylic Acids	1
13	Amines	1 to 2
14	Biomolecules	1
15	Chemistry in Everyday Life	1
16	Polymers	1

The weightage may vary in multiple shifts. So, thoroughly follow the previous year papers. During the pandemic, the syllabus was less, do note it. Students will write for full syllabus in 2025.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy Technologies
+91 7386660269
www.gyanville.in